క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి : జడ్జి

ప్రజాశక్తి - కడప

పిల్లలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి, చదివిన సంస్థకు మంచి పేరు తీసుకురావాలి అని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కడప నగరం లోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహం సూపరిండెంట్ పి.వీరయ్య, డిస్టిక్ ప్రొహిబిషనరీ ఆఫీసర్ సి.చెన్నారెడ్డి, మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పి.నారాయణ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వివి సాంబశివరావు, డిస్టిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జి.సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

ముద్దనూరులో వైసిపి, టిడిపి గ్రూపుల మధ్య ఘర్షణ

- రాళ్లు విసురుకున్న ఇరు గ్రూపుల నాయకులు, కార్యకర్తలు
- కారు అద్దాలు ధ్వంసం
- అదుపు చేయడంలో పోలీసులు విఫలం
- రోడ్డుపై బైఠాయించిన భూపేష్‌రెడ్డి

ఘర్షణ పడుతున్న టిడిపి, వైసిపి నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి - ముద్దనూరు

వైసిపి, టిడిపి గ్రూపుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇరు గ్రూపులకు చెందిన వారు పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. కుర్చీలు గాలిలో విసిరి వేశారు. ఈ సంఘటనలో కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. వివరాలు.. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి మేన మామ వరుస అయిన శశిధర్ రెడ్డి దాదాపు మూడేళ్లుగా ఎమ్మెల్యేతో విభేదించి కొన్ని రోజుల కిందట ఎర్రగుంట్ల మండలం టిడిపికి చెందిన గంగవరం శేఖర్ రెడ్డి గ్రూపులో ఉన్నారు. గంగవరంశేఖర్‌రెడ్డి తన గ్రూపుతో కలిసి కమలాపురంలో నిర్వహించిన 'రా కదలిరా' కార్యక్రమంలో

రోడ్డుపై బైఠాయించిన భూపేష్‌రెడ్డి

శశిధర్ రెడ్డి, మరి కొందరు చంద్రబాబు సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు. ఈనేపథ్యంలో శశిధర్‌రెడ్డి తన అనుచరులను జమ్మలమడుగు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేర్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఆయన పిలుపు మేరకు టిడిపి మండల అధ్యక్షులు శివరామిరెడ్డి, మరి కొందరు నాయకులు, కార్యకర్తలు శశిధర్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. .ఇంతలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్యే మేనమామ మునిరాజా ఒడ్డి తన అనుచరులతో శశిధర్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. అక్కడ ఉన్న టిడిపి నాయకులపైనా, మండల అధ్యక్షులు చింతా శివరామి రెడ్డిపై దాడి చేశారు. ఆగ్రహించిన టిడిపి కార్యకర్తలు ఎమ్మెల్యేపై తిరగబడడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఘర్షణ జరుగుతుందని తెలిసి కూడా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. శశిధర్‌డ్డి ఇంట్లో ఉన్న టిడిపి గ్రూపు వ్యక్తులను వైసిపి నాయకులు, కార్యకర్తలు బలవంతంగా బయటకు లాగేశారు. శశిధర్ రెడ్డి ఇంట్లోనే ఉన్న ఎమ్మెల్యే అనుచరులు బయట ఉన్న టిడిపి నాయకులపై కుర్చీలు విసిరడంతో అవి పోలీసులపై కూడా పడ్డాయి. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి భూపేష్ రెడ్డికి సమాచారం అందడంతో శశిధర్ రెడ్డి ఇంటి వద్దకు చేరుకున్నారు. దీంతో ఇరు గ్రూపులకు చెందిన వారు పరస్పరం కుర్చీలు, రాళ్ళ విసురుకున్నారు. రాళ్ళ దాడిలో ఒక కారు, శశిధర్ రెడ్డి ఇంటి అద్దాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఇరుగ్రూపులకు చెందిన వారిని చెదరగొట్టారు ఈ ఘర్షణతో ప్రశాంతంగా ఉన్న ముద్దనూరు మండలం ఒక్క సారిగా ఉలిక్కిపడింది. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని భూపేష్ రెడ్డి కార్యకర్తలు, శ్రేణులతో రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు సర్ది చెప్పి పోలీస్ స్టేషన్ తరలించారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకుని టిడిపిలో చేరికలను జీర్ణించుకోలేక టిడిపి వర్గీయులను భయభ్రాంతులకు గురి చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని భూపేష్ రెడ్డి ఆరోపించారు. దేవగుడి నాయకులు జమ్మలమడుగు నియోజకవర్గంలో వైఎస్ఆర్ నాయకులను, కార్యకర్తలను ప్రలోభ పెట్టి కుటుంబంలో చీలికలు పెడుతున్నారని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎవ్వరు టిడిపిలో చేరలేదన్నారు.

బకాయిల కోసం పోరు తీవ్రతరం : యుటిఎఫ్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల కోసం పోరు తీవ్రతరం చేస్తామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రిలే దీక్షలను ప్రారంభించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులురెడ్డి దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉంటామని, ఉద్యోగుల అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి సర్కార్ ఈ ఐదేళ్ల కాలంలో ఉద్యోగులకు చేసిందేమీ లేదన్నారు. ఈ ప్రభుత్వం ఉద్యోగులను వేధించడమే లక్ష్యంగా పాలన సాగిస్తోందని ఆరోపించారు. మెరుగైన వేతనాలను అమలు చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వేతనాల్లో కోత విధించి చరిత్రకెక్కిందన్నారు. అధికారంలోకొచ్చిన వారంలోపే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఆర్భాటంగా ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పి, సిపిఎస్ స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకుండా దుర్మార్గపూరితమైన జిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాడని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యంగా ప్రకటించుకున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేశారని తెలిపారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఎపిజిఎల్ఐ సొమ్ములను ఉద్యోగులకు తెలియకుండానే ప్రభుత్వం తమ అవసరాలకు మళ్లించుకోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఉద్యోగులు దాచుకున్న సొమ్ము పట్ల దోపిడీదారులకంటే హీనంగా ఈ ప్రభుత్వం వ్యవహరించిందని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థిక బకాయిల కోసం పోరాటాలు చేస్తుంటే ప్రభుత్వం 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరిస్తోందని

దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతున్న లక్ష్మీరాజా

చెప్పారు. బకాయిల కోసం ఉద్యమించిన యుటిఎఫ్ నాయకులను అరెస్టులు చేయించడం, నిర్బంధించడం, కేసులు పెట్టడం లాంటి చర్యలకు ఈ ప్రభుత్వం పాల్పడుతోందని వాపోయారు. గత సంవత్సరం జూలై నుంచి 12వ పిఆర్‌సిని అమలు చేయాల్సి ఉండగా, కేవలం కమిటీని నియమించి చేతులు దులుపుకుందే తప్ప, విధి విధానాలు రూపొందించి అమలు చేసిన పాపాన పోలేదన్నారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు రిలే దీక్షలను కొనసాగిస్తామని, ప్రభుత్వం దిగిరాకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఉద్యోగుల బకాయిలను చెల్లించకపోతే రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. దీక్షలలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు కె.చెన్నయ్య, డి.వి.రవీంద్రుడు, ఎస్.ఎజాజ్ అహ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.రూతు ఆరోగ్య మేరీ, నాయకులు ఎం.ఎ.వి.రమణయ్య, కె.గంగన్న ఎన్.జహంగీర్‌బాషా ఎం.రామకృష్ణ, శివరామకృష్ణరాజు కూర్చొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సునీల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్, రాష్ట్ర నాయకులు సగిలి రాజేంద్రప్రసాద్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి.ఎం.ఓబులేసు దీక్షా శిబిరాన్ని సందర్శించి దీక్షలకు మద్దతు తెలియజేశారు.

కడప ఎంపీ స్థానానికి 'గుండ్లకుంట' దరఖాస్తు దాఖలు

ప్రజాశక్తి - కడప

కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు కడప పార్లమెంట్ స్థానానికి వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిత్వం కోసం అధికారికంగా దరఖాస్తు దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో బుధవారం దరఖాస్తు సమర్పించారు. పోటీ చేసే అభ్యర్థిపై తుది నిర్ణయం స్క్రీనింగ్ కమిటీ నిర్ణయిస్తుంది. కార్యక్రమంలో పిసిసి మీడియా చైర్మన్ ఎన్. తులసి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్. అబ్దుల్ సత్తార్, ప్రతినిధి పొట్టిపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్.డి.విజయజ్యోతి, సుబ్బారెడ్డి, ఇతర ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నుండి ముఖ్య వ్యక్తులు పాల్గొన్నారు. **బద్వేల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయజ్యోతి కాశినాయన :** వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బద్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఎన్.డి విజయ జ్యోతి తమ దరఖాస్తును విజయవాడ పార్టీ ఆఫీసులో దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె ఫోన్ ద్వారా విలేకరులతో మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేయాలని ఎంతో ఆశ ఉందని అందుకోసమే పిసిసి అధ్యక్షులు షర్మిల కడపకు వచ్చిన సందర్భంగా తాను పార్టీలో చేరానని చెప్పారు. కార్యక్రమంలో మీడియా చైర్మన్ తులసిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బండి జకరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ సత్తార్, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు పాల్గొన్నారు.

సిఆర్‌సిని విమర్శించే స్థాయి వైసిపి నాయకులకు లేదు

కడప అర్బన్ : ఎమ్మెల్సీ రామచంద్రయ్యను విమర్శించే స్థాయి కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డికి, నగర మేయర్ సురేష్ బాబుకు లేదని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ పేర్కొన్నారు. హరి టవర్స్ లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిల మనోభావాలు దెబ్బతినే విధంగా సురేష్‌బాబు మాట్లాడడం బాధాకరమన్నారు. మీ పెద్దల నుంచి సిఆర్‌సి మీ కుటుంబానికి ఏమి చేసింది తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఏ పార్టీ హయాంలో అభివృద్ధి జరిగిందో, వేదికను నిర్ణయిస్తే అక్కడికి వచ్చి తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని నిరూపిస్తామని ఆయన సవాల్ విసిరారు. బేషరతుగా సురేష్‌బాబు బిసిలకు క్షమాపణలు చెప్పాలన్నారు. కమలాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి భూ కబ్జాలు తెలియనివా అని ప్రశ్నించారు. ఒక్కసారి అవకాశం అంటే, ప్రజలు ఇచ్చిన అధికారంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, దోచుకుని, దాచుకుని తిరిగి విమర్శలా అంటూ ఘాటుగా తిప్పి కొట్టారు. సమావేశంలో ఉపాధి హామీ కౌన్సిల్ మాజీ సభ్యులు పీరయ్య, అమీర్, సుధాకర్ యాదవ్, బలిజ సంఘం నాగరాజు, మల్లేష్ పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన అవసరం

కడప : విద్యార్థులు చదువుతోపాటు కెరియర్ గైడెన్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఇమ్రాన్ అన్నారు. స్టెప్ ఆధ్వర్యంలో బుధవారం కడప నగరంలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాలని సాధించడానికి ప్రణాళికాబద్ధంగా చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటారని అన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు యువత సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీని మంచి కోసం వినియోగించుకుంటే సగం విజయం దక్కినట్టే అని తెలిపారు. స్టెప్, ముఖ్య కార్యనిర్వహణాధికారి సి. సాయి గ్రేస్ మాట్లాడుతూ పదవ తరగతి తరువాత త్వరగా స్థిరపడాలనుకునే విద్యార్థులు సానుకూల దృక్పథంతో, ఓర్పు సహనంతో వారికి తగ్గ జాబ్ ఓరియంటెడ్ కోర్సులు ఎంచుకొని భవిష్యతు కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని అన్నారు. యువతకు ఇటువంటి అవగాహనా కార్యక్రమాల వలన ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కార్యక్రమంలో దాదాపు 210 విద్యార్థులతో పాటు ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ రావు, సిబ్బంది రారారెడ్డి, స్టెప్ మేనేజర్ వి.వి. సుబ్బారాయుడు, సిబ్బంది వి.వి. నారాయణ పాల్గొన్నారు.

లింగారెడ్డిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామపంచాయతీలో మదర్‌థెరిసా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం చిత్త రవి ప్రకాష్ రెడ్డి కుమారుడు గిరి ప్రణీత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మారుమూల మండలాలైన కాశినాయన, కలసపాడు, బి. కోడూరు, పోరుమామిళ్ల గ్రామాలలో ఉన్న ప్రజలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నామని వారు తెలిపారు. సుమారు 150 మందికి బిపి, షుగర్, ఆయాసం, ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు, గ్యాస్ ట్రబుల్, వైద్య పరీక్షలు ఉచితంగా చేసి మందులను అందించారు. కార్యక్ర మంలో సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి, ఫౌండేషన్ బ్రియాన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గిరి ప్రణీత్ రెడ్డి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లతో ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

భారీగా మద్యం స్వాధీనం

- ఐదుగురు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రొద్దుటూరు పోలీసులు ఈనెల 30న జమ్మలమడుగు –మైదుకూరు బైపాస్ రోడ్డులో ఉన్న కెహెచ్‌ఎం కల్యాణ మండపం వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా ఐచర్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రూ.12.52 లక్షలు విలువచేసే గోవా మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారని ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ పేర్కొన్నారు. బుధవారం ఉమేష్ చంద్ర మెమోరియల్ కల్యాణ మండపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయల బాక్సులు మాటున మద్యాన్ని తరలిస్తున్నారని చెప్పారు. 750 ఎంఎల్ పరిమాణం గల 1,252 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. మద్యాన్ని తరలిస్తున్న నిందితులు శ్రీధర్, రవి కుమార్‌రెడ్డి, వనిత్ కుమార్ రెడ్డి, శ్రీరాములు, రవిని అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి ఐచర్ వాహనం, కూరగాయల బాక్సులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చొరవ చూపిన ప్రొద్దుటూరు టూటౌన్ సిఐ ఇబ్రహీం, ఎస్ఇబి సిఐ మహేష్ కుమార్, ఎస్ఐ కిషోర్, రాజుపాలెం హెడ్ కానిస్టేబుల్ నాగాంజనేయులు, ప్రొద్దుటూరు వన్‌టౌన్ కానిస్టేబుల్ బాబా ఫక్రుద్దీన్, 2 టౌన్ సిబ్బంది గంగాధర్, శివ నారాయణను ఎస్‌పి అభినందించారు. **వల్లూరులో 48 మద్యం బాటిళ్లు : వల్లూరు :** మండల పరిధిలోని దిగువపల్లిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న స్థావరాలపై మెరుపు దాడి చేసి 48మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ వెంకటరమణ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని దిగువపల్లిలో విక్రయిస్తున్న అక్రమ మద్యం బాటళ్లను స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. అక్రమంగా గుట్కా, గంజాయి, మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

తల్లిదండ్రులను మరువరాదు

కడప : తల్లిదండ్రుల సేవలు మరువలేనివి, వారికి మనం ఎంత సేవ చేసినా తక్కువే అని సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ ఆఫీసర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆజాద్‌నగర్‌లోని బృందా స్ఫూర్తి వృద్ధాశ్రమం 9వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులను చూస్తుంటే, తన తల్లితండ్రులను చుసుకుంటున్నట్లు ఉందని అన్నారు. భవిష్యత్తులో ఆశ్రమంలో తల్లితండ్రులు వదలకుండా ఉండాలి అంటే, చిన్న వయసు నుండే పిల్లలకు మన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేర్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు బాల సుబ్బయ్య, సుధారాణి, డాక్టర్ వినయ్, వికాస్ హరికృష్ణ, వైసిపి యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజి, తాళ్ళపాక ఓబులేసు, మీకోసం విష్ణు వర్ధన్, స్ఫూర్తి ఫౌండేషన్ వెంకటేష్, గురు రాజారావు, బాసట ఈశ్వర్, హిమవర్షిని ఫౌండేషన్ విజయలక్ష్మి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా షరీఫ్‌ఖాన్ కుమారుడి రిసెప్షన్

కడప అర్బన్ : ప్రముఖ ఆడిటర్, ఏపీ టాక్స్ ప్రాక్టీషనర్స్ అండ్ కన్సల్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పఠాన్ షరీఫ్‌ఖాన్ ద్వితీయ కుమారుడు షాహిద్‌ఖాన్ రిసెప్షన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం మేడా కన్వెన్షన్‌లో నిర్వహించిన వేడుకలకు నగర ప్రముఖులతో పాటు సీనియర్ ఆడిటర్, కాంగ్రెస్ పార్టీ హిందూపురం పార్లమెంట్ మాజీ ఇన్‌ఛార్జి లయన్ పి. ఖాసింఖాన్, అల్ హబీబా కళాశాలల చైర్మన్ పి, అక్బర్ ఖాన్, విద్యాసాధన కళాశాలల కరస్పాండెంట్ పి. మన్సూర్ అలీ ఖాన్, జనరల్ సర్జన్ తన్వీర్ అలీ ఖాన్, లతీఫ్ ఖాన్, ఆడిటర్ తౌహీద్ ఖాన్, సాఫ్ట్వేర్ ఇంజినీర్ వహీద ఖాన్, జావిద్ ఖాన్, పలువురు ప్రముఖులు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



షాహిద్‌ఖాన్ వివాహ రిసెప్షన్‌లో ప్రముఖులు

అక్రమ అడ్మిషన్లను వ్యతిరేకిస్తూ నిరసన

ప్రజాశక్తి - కడప అర్బన్

బిఇడి కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తి కాకముందే ప్రయివేట్ బిఇడి కళాశాల యాజమాన్యాలు మేనేజ్‌మెంట్ తరుపున అడ్మిషన్లు నిర్వహించడానికి పరోక్షంగా సహకరించిన వైవీయూ విసి, రిజిస్ట్రార్ వైఖరిని ఎండగడుతూ విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం విసి భవనం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.అంకన్న, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలో ఉన్న ప్రయివేట్, బిఇడి కళాశాలల యాజమాన్యాలు ఉన్నత విద్యా మండలి, యుజిసి నిబంధనలకు విరుద్ధంగా కౌన్సెలింగ్ పూర్తికాకమునుపే బిఇడి అడ్మిషన్లు మేనేజ్మెంట్ తరపున ఇష్టానుసారంగా నిర్వహించారని చెప్పారు. ఈ విషయమై పలుమార్లు విసి చింతాసుధాకర్, రిజిస్ట్రార్ వెంకట సుబ్బయ్య, సిడిసి రఘుబాబుల దృష్టికి తీసుకువెళ్లిన, ఫిర్యాదు చేసిన ఎటు వంటి చర్యలు, విచారణ జరపకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రయివేట్ బిఇడి యాజమాన్యాలకు తొత్తుగా మారారని మండిపడ్డారు. ఆందోళన అనంతరం విసికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎస్. షాకీర్ హుస్సేన్, పిడిఎస్‌యు జిల్లా నాయకులు స్వరూప్ తేజ,గణేష్, సురేంద్ర,రెడ్డి మనోజ్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చంద్రశేఖర్, బాబు పాల్గొన్నారు.

మెగా డిఎస్‌సిని విడుదల చేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

డిఎస్‌సి పోస్టుల సంఖ్యను పెంచాలని, మెగా డిఎస్‌సిని విడుదల చేయాలని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు డిమాండ్ చేశారు. బుధవారం పాత బస్టాండు డివైఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఎస్‌పి ప్రతిపాదనని మంత్రి మండలి ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. 4 సంవత్సరాల నుంచి ఊరిస్తూ కేవలం 6,100 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. ఇప్పటికే మెగా డిఎస్‌సి కోసం డివైఎఫ్ఎ రాష్ట్ర వ్యాప్తంగా అనేక రూపాల్లో ఆందోళనలు నిర్వహించి చివరకు మంత్రి బొత్స సత్యనారాయణ ఇళ్లు ముట్టడి, చలో సీఎం క్యాంపు కార్యాలయం వంటి కార్యాక్రమాలు చేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వందలాది మంది పై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందే తప్ప మెగా డిఎస్‌సి ప్రకటించలేదని ఆవేదనను వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డిఎస్‌సి అభ్యర్థుల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని నోటిఫికేషన్ నాటికి జూన్ వరకు రిటైర్డ్ అవుతున్న ఉపాధ్యాయుల సంఖ్య ఇందులో చేర్చి పోస్టులు సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఎ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరు అదే స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలని కోరారు. సమావేశంలో డివైఎఫ్ఐ నగర్ ఉపాధ్యక్షులు విజయ్, నాయకులు ఉదయ్ పాల్గొన్నారు.

అంజాద్‌బాషాకు బుద్ధి చెప్పండి : టిడిపి

ప్రజాశక్తి - కడప అర్బన్

బుగ్గ వంక నిర్వాసితులను ఆదుకోవడంలో విఫలం చెందిన, హిందువుల సాంప్రదాయ పండుగలను విమర్శించేలా మాట్లాడిన డిప్యూటీ సీఎం అంజాద్ బాషకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవి పిలుపునిచ్చారు. 43వ డివిజన్ సబ్ ఇన్‌ఛార్జి మాధవ్ ఆధ్వర్యంలో కొంతమంది టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల నాయకులను సంక్రాంతి పండుగలో బుడబుక్కల వేషం, హరిదాసు వేషం, గంగిరెద్దు ఆడించే వారితో అంజాద్‌బాషాపోల్చడం బిసిలను అవమానించడమే అవుతుందని చెప్పారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు శివ కొండారెడ్డి, నాయకులు జిల్లాని బాషా, నగర మహిళా అధ్యక్షురాలు మురికినాటి సునీత, జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతి, 41 డివిజన్ ఇన్‌ఛార్జి చంద్ర ఓబుల్ రెడ్డి, 47వ డివిజన్ ఇన్‌ఛార్జి జనార్ధన్ రెడ్డి, నాగేశ్వరరావు, 47 డివిజన్ బూత్ ఇన్‌ఛార్జి రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి విజయానికి కృషి చేయాలి

కలసపాడు : రాబోవు ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేయాలని ఆ పార్టీ మండల నాయకులు మామిళ్లపల్లి మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మామిళ్ళపల్లి, కర్ణంవారిపల్లెల్లో మల్లికార్జునరెడ్డి, భద్రయ్య, సుధాకర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీ.శే. బిజీ వేముల వీరారెడ్డి, తర్వాత ఆయన కుమార్తె అయిన విజయమ్మ నాయకత్వంలో టిడిపి ముందుకు నడుస్తుందని తెలిపారు. ప్రస్తుతం వీరారెడ్డి మనవడు యువ నేత రితీష్ రెడ్డి సారథ్యంలో 2024 వ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడై ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భావిభారత పౌరులుగా ఎదగాలి : ఎంఇఒ

చెన్నూరు : విద్యార్థులు క్రమశిక్షణతో కలిగిన విద్యాభ్యాసాన్ని అభ్యసించి భావి భారత పౌరులుగా ఎదగాలని మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ పాఠశాల (తూర్పు హరిజనవాడలో) విద్యా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో కన్నా ఇప్పుడు విద్యావ్యవస్థ ఒక మహోన్నత స్థితిలో ఉందని పేర్కొన్నారు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను, ప్రయివేట్ పాఠశాలల కంటే అందంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దారని చెప్పారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి తల్లి బ్యాంకు ఖాతాలో రూ. 15వేలు జమ చేస్తారన్నారు. విద్యార్థులు వీటిని దృష్టిలో ఉంచుకొని మరింత ఉన్నత చదువులు చదివి మీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఆయన తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు, పరీక్ష ఫలితాలు అందజేశారు

అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యం

ప్రజాశక్తి-చెన్నూరు

గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే గ్రామ స్వరాజ్యం వస్తుందని కమలాపురం శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఓబులం పల్లిలో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ఆయన ప్రారంభించారు. ముళ్లపల్లెలో సిమెంట్ రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. అనంతం రామన్నపల్లిలో 24 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, 21 లక్షలతో నిర్మించిన హెల్త్ క్లినిక్ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు భాగంగా నూతన భవనం నిర్మించామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశం తోనే అధిక వ్యయంతో నిర్మించిన భవనాలు ప్రజలకు అందుబాటులో ఉంటా యని ఆయన అన్నారు. రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు విత్తనాలు ఎరువులు, వాల్త్ క్లినికల్ ద్వారా గ్రామ ప్రజలకు మెరుగైన వైద్యం లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె జడ్‌పిటిసి నరేన్ రామానుజన్ రెడ్డి, ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యంశర్మ, వైస్ ఎంపిపి ఆర్ఎస్ఆర్(చిన్న), ఓబులంపల్లి సర్పంచ్ చల్ల ప్రమీల, చిన్న పరిశ్రమ డైరెక్టర్ చల్లా వెంకటసుబ్బారెడ్డి, టిటిడి బోర్డు నెంబరు మాసము బాబ(వెంకటసుబ్బారెడ్డి) అటవీ శాఖ డైరెక్టర్ రావణ (శ్రీలక్ష్మి, మోహన్ రెడ్డి, రఘురాం రెడ్డి, చల్ల అన్వేష్ రెడ్డి, శివారెడ్డి, టీఎన్ చంద్రారెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ అల్లి శ్రీరామ్మూర్తి, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ ముదిరెడ్డి రవీంద్రారెడ్డి, రావులపల్లి వెంకటసుబ్బయ్య, అధికారులు పిఆర్ డిఇ మురళీ, ఏబీఎన్ గంగాధర్ సిఐ పార్ధసారధి, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఫహాద్ అహ్మద్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - కడప

సౌదీ అరేబియా జెద్దాలో భారత కౌన్సిలర్ జనరల్‌గా నియమితులైన ఫహాద్‌అహ్మద్ సూరికి ఎపిఆర్‌ఆర్‌టిఎస్ అధ్యక్షులు, రాష్ట్ర ప్రభరుత్వ ఎన్ఆర్ఐ సలహాదారులు మేడపాటి వెంకటేశ్ శుభాకాంక్షలు తెలియజేశారు. కర్నూల్ పట్టణానికి చెందిన ఫహాద్ అహ్మద్ మొదటి సారిగా మన రాష్ట్రం నుంచి సౌదీ అరేబియా జెద్దాలో భారత కౌన్సిలర్ జనరల్‌గా నియమితులైనందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఎపిఎన్ఆర్‌టిఎస్ డైరెక్టర్ ఇలియాస్ బి.హెచ్. ఇలియాస్ మాట్లాడుతూ కువైట్ ఎపి ఎన్ఆర్‌టిఎస్ అవేర్‌నెస్ క్యాంపు సందర్భంగా కలిసినప్పుడు ఫహాద్ అలహ్మద్‌ను కలిశానని చెప్పారు. గల్ఫ్ దేశాల్లో ఉన్న మన తెలుగు వారి సమస్యలు గురించి పరిష్కరించేందుకు ఆలోచిస్తుంటారు అని చెప్పారు జెద్దాలో ఉన్న తెలుగు వారికి, సౌదీ లో ఉండే ఎపి ఎన్ఆర్‌టిఎస్ సభ్యులకు సహకారాలు అందించాలని కోరారు.

ప్రతిభా పాటవాలు వెలికి తీయొచ్చు

కడప : పోటీ పరీక్షలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలోని ప్రతిభ పాటవాలు వెలికి తీయొచ్చని ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపత్తి) ప్రధాన ఆచార్యులు డాక్టర్.జి.రవీంద్రనాథ్ అన్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో ప్రభుత్వ పురుషుల కళాశాల బి.కాం విద్యార్థులు నరసింహ, వి. నరసింహ, సయ్యద్ హీనా, ఎం. చిన్మయ వెంకట సాయి పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించి రూ.3000, రూ. 1500, రూ. 1000, రూ. 750 నగదు బహుమతులు పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ తన ఛాంబర్‌లో బుధవారం విద్యార్థులను అభినందించటంతో పాటు కడప జిల్లా పౌర సరఫరాల శాఖ వారు అందించిన చెక్కులను వారికి అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, వాణిజశాస్త్ర విభాగధిపతి డాక్టర్ మధుసూదన, కళాశాల ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ కృష్ణవేణి, రెడ్డి బాష, రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

గద్దర్‌కు ఘన నివాళి

కడప : తెలుగు రాష్ట్ర ప్రజలలో తనకంటూ ఒక స్థానం ఏర్పాటు చేసుకున్న ప్రజా గాయకుడు గద్దర్ అని నగర ప్రముఖులు కొండ సుబ్బయ్య అన్నారు. గద్దర్ జయంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గద్దర్ పాడిన గీతాలను ఎప్పటికీ మరువలేమని, అవి ఎప్పటికీ గుర్తుండపోతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆర్‌కెఎస్ అధినేత కరిముల్లా రాయల్, అన్వర్‌బాషా, గద్దర్ అభిమానులు పాల్గొన్నారు.

పాస్టర్ మహేష్‌కు సేవా పురస్కార్

కడప : కడప నగరంలోని 48 డివిజన్ కృపా కాలనీకి చెందిన న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పి.మహేష్‌కు అజాద్ నగర్‌లో బృందా వృద్ధాశ్రయం 9వ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహకులు బాల సుబ్బయ్య, సుధారాణిల సమక్షంలో బుధవారం సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంబవరము ప్రభాకర్‌రెడ్డి ఘనంగా సన్మానించి, సేవా పురస్కార్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ కృపా కాలనీలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పాటుపడడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కే.ఆనంద్, వాలంటీర్ పి.రవితేజ వివిధ సేవ సంస్థల ప్రతినిధులు, వైద్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్

పార్టీలో చేరినవారికి సముచిత స్థానం

ప్రజాశక్తి - చాపాడు

తమపై నమ్మకంతో వైసిపి నుంచి టిడిపిలోకి వచ్చిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. మైదుకూరు మున్సిపాలిటీ 9వ వార్డుకు చెందిన వైసిపి నాయకులు మాబు ఉసేన్, ఉసేన్ వల్లి, మహమ్మద్ ఉసేన్, బషీర్‌బాషా, రఫీ, మస్తాన్, ఆసిఫ్‌తోపాటు తమ అనుచర వర్గం 25 కుటుంబాల వారు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో పార్టీలో చేరిన వారిని అన్నివిధాలా ఆదుకుంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో కష్టపడి టిడిపి గెలుపునకు కృషి చేయాలన్నారు. వార్డులో తాగునీరు, సిమెంట్ రోడ్డు, డ్రయినేజీ సమస్య టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే నెరవేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, జనసేన ఇన్‌ఛార్జి పందిటి మల్హోత్ర, టిడిపి నాయకులు ధనపాల జగన్, బియన్ శ్రీనివాసులు, కటారి కృష్ణ, బిపి సుధాకర్‌రెడ్డి, ఎపి రవీంద్ర, పాలమాబు, మారుతి, కుర్రా రాధ, సుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : నగర పంచాయతీ పరిధిలోని రాణివనంలో జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూపేష్‌రెడ్డి

సమక్షంలో బుధవారం పలు మైనారిటీ కుటుంబాలు టిడిపిలో చేరాయి. పార్టీ కండువాలు కప్పి భూపేష్‌రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కె.మస్తాన్, దస్తగిరి, హాజీ, ఖాసీంపీరా, బాషా, సుధీర్, ఎస్. దస్తగిరితో పాటు పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మోహన్‌రెడ్డి, చిన్న సేట్, దాసరి రాజారెడ్డి, బయపురెడ్డి, సేట్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : పులివెందుల మున్సిపల్ అభివద్ధి పేరుతో సుందరీకరణ పనులను వైసిపి ప్రభుత్వం చేపట్టడం, కేవలం కాంట్రాక్ట్ పనుల ద్వారా వచ్చే

టిడిపికి ఓటేయాలని అడుగుతున్న బిటెక్ రవి

కమీషన్ కోసమే అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిటెక్ రవి అన్నారు. స్థానిక జయమ్మ కాలనీ, వాసవి కాలనీ, చిన్న కొండారెడ్డి కాలనీలలో బుధవారం బిటెక్ రవి ఆయన సతీమణి లతారెడ్డి స్థానిక నాయకులతో కలిసి బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైసిపి ప్రభుత్వం చేసే స్వార్థ పనుల గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరి వెంకట్రామిరెడ్డి, మారెడ్డి జోగిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొరియర్ ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, కాంబల్లి గంగాధరరెడ్డి, మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, నల్లగారి భాస్కర్‌రెడ్డి, జాఫర్, రహంతుల్లా, ఆకుల ప్రసాద్, ఉన్నతి కృష్ణారెడ్డి, మెకానిక్ గంగాధర రెడ్డి పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : గోపవరం పంచాయతీ శాస్త్రినగర్-2 వార్డులో బుధవారం టిడిపి ఇంచార్జి జి.వి.ప్రవీణ్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

పథకాలను వివరిస్తున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

వీరశివారెడ్డి బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగారు. ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, రామాంజులరెడ్డి, కోగటం గండ్లూరి శేఖర్‌రెడ్డి, వినోద్‌కుమార్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు జేబీవుల్లా, రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్ బోడెల బాబుల్‌రెడ్డి, 5వ వార్డు బొమ్మిరెడ్డి ప్రసాద్, పోలు సురేంద్ర, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



దరఖాస్తు అందజేస్తున్న నజీర్

ప్రొద్దుటూరు కాంగ్రెస్ సీటుకు నజీర్ దరఖాస్తు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు అసెంబ్లీ సీటు కోసం కాంగ్రెస్ తరపున ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నజీర్ బుధ వారం దరఖాస్తు చేశారు. విజయ వాడలోని ఆంధ్రరత్నా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి మీడి యా చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి సమక్షంలో ప్రొద్దుటూరు అసెంబ్లీ అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేశారు. ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీని గెలిపిస్తామని, రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్షంగా పనిచేస్తామని నజీర్ తెలిపారు.

ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

రైతులకు మందులు అందిస్తున్న కర్మాగార సిబ్బంది

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని కదిరివారిపల్లి గ్రామంలో ఇండియా సిమెంట్స్ కర్మాగారం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబి రానికి విశేష స్పందన లభించింది. పశువైద్య నిపుణులు మహేశ్వర్ రెడ్డి, జ్యోతి, సుస్మిత, సునీల్‌కుమార్ రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి సమక్షంలో గ్రామం లోని ఆవులు, బర్రెలు, గొర్రెలు, కుక్కలు, మేకలు, ఎద్దులు వాటికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పశవులకు అవసరమైన మందులను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో ఫ్యాక్టరీ హెచ్‌ఆర్ హెడ్ నాగిరెడ్డి, మెడికల్ ఆఫీసర్ రాజామనోజ్ కన్నా, మేనేజర్ సుధాకర్‌రెడ్డి, గ్రామ రైతులు, కర్మాగార సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేలో సచివాలయ ఉద్యోగులేరీ..!

కులగణన సర్వేలో వాలంటీర్లు - సంజాయిషీ కోరిన కలెక్టర్

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

రాష్ట్రవ్యాప్తంగా కులగణన సర్వే జరుగుతున్న విషయం విధితమే. ఈ సర్వే బాధ్యతలను సచివాలయ ఉద్యోగులకు పభుత్వం అప్పగించింది. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో సంయుక్తంగా ప్రతి ఇంటికి వెళ్లి కులగణన సర్వే నిర్వహించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ సర్వేలో ప్రజలకు సంబంధించిన ఆధార్ కారు, బయోమెట్రిక్ ద్వారా కానీ ప్రభుత్వం ఇచ్చిన ఆన్‌లైన్ సర్వే రిపోర్ట్‌లో పొందుపరచాలి. అనంతరం వాలంటీర్ లాగిన్ ద్వారా పొందుపరిచిన రిపోర్ట్‌ను ధ్రువీకరించాలి. అదేవిధంగా సచివాలయ ఉద్యోగి లాగిన్‌లో కూడా ఆ రిపోర్ట్‌ను ధ్రువీకరించాలి. అయితే సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో పర్యటించకుండానే వాలంటీర్ల ద్వారానే సర్వే చేయించడం గమనార్హం. కేవలం వాలంటీర్లతో మాత్రమే సర్వే చేయించడం ఒక ఎత్తైతే, సచివాలయ ఉద్యోగుల లాగిన్లను కూడా వాలంటీర్లే నిర్వహించడం మరో ఎత్తు. సచివాలయ ఉద్యోగులు తమ లాగిన్‌కు సంబంధించిన వివరాలు మాత్రమే వాలంటీర్లకు ఇచ్చారనుకుంటే పొరపాటే. సచివాలయ ఉద్యోగుల స్థానంలో వాలంటీర్లను నియమించి, వాలంటీర్ల ఆధార్, బయోమెట్రిక్ ద్వారా లాగిన్ అయ్యేలా సచివాలయ ఉద్యోగస్తులు మాయాజాలం చేశారు. అంటే వాలంటీర్లు సచివాలయ ఉద్యోగస్తులు అవతారమెత్తారు. మరి కొందరు సచివాలయ ఉద్యోగస్తులు సెలవులలో ఉన్న ఉద్యోగస్తుల బయోమెట్రిక్ ను కూడా మార్పు చేసి వాలంటీర్లకు ఇవ్వడం ఆశ్చర్యాన్నికి గురిచేస్తోంది. ఎర్రగుంట్ల మండల వ్యాప్తంగా 18 మంది సచివాలయ ఉద్యోగులు తమ లాగిన్ల స్థానంలో వాలంటీర్లను నియమించారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 700 మంది ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు సమాచారం. కలెక్టర్‌కు ఈ విషయం తెలియడంతో జిల్లావ్యాప్తంగా ఈ చర్యకు పాల్పడిన సచివాలయ ఉద్యోగులను సంజాయిషీ కోరుతూ నోటీసులు జారీ చేశారు. ఇలాంటి తప్పిదాలకు పాల్పడిన సచివాలయ ఉద్యోగులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

పేదలపై కన్నెత్తి చూడని అధికారులు, నాయకులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

గత 7 రోజులుగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట అమృత్‌నగర్‌లో ఇళ్లు కట్టుకుంటున్న పేద ప్రజలు రిలే నిరాహార దీక్షలు చేపట్టినా అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు వారిపట్ల కన్నెత్తి చూడలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.సత్యనారాయణ పేర్కొన్నారు. ఆ మేరకు ఆందోళనలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఫేస్-3 కాలనీకి, మిగిలిన ఇళ్లకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. మంచినీరు లేక వేసుకున్న బేస్‌మట్టాలు కూడా శిధిలావస్థకు చేరుకున్నాయన్నారు. అమృత్‌నగర్‌లో దొంగ పట్టాలు సృష్టించి అమ్ముకునే దళారులపై చర్యలు తీసుకోమంటే అధికారులు వాళ్ల కొమ్ముకాస్తున్నారన్నారు. అటువంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న లబ్ధిదారులు, సిపిఎం నాయకులు

కార్యక్రమంలో ఫాతిమా, హసీనా, ఈశ్వరమ్మ, పర్వీన్, సాబీర్, రమణ, లబ్ధిదారులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్ మహిళా పక్షపాతి



ఆసరా మెగా చెక్కును మహిళలకు అందజేస్తున్న జడ్‌పిటిసి, ఎంపిపి, అధికారులు

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి ప్రభుత్వ పాలనలో అసరా, చేయూత, ఇళ్ల పట్టాలు, దిశ చట్టం, మహిళ రిజర్వేషన్లు వంటి ఎన్నో కార్యక్రమాల్లో మహిళలను భాగస్వాములను చేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళ పక్షపాతిగా నిలిచారని జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఉర్దూ ఘర్ షాదీఖానాలో బుధవారం 4వ విడత ఆసరా నమూనా చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జగనన్న పాలనలో మహిళలు మహారాణులని చెప్పారు. చంద్రబాబు తన పాలనలో మహిళలను మోసం చేశారని విమర్శించారు. మళ్లీ జగనన్నను సిఎం చేసేందుకు మహిళలు సిద్ధం కావాలని వారు కోరారు. ఎంపిపి లక్ష్మి గాయత్రి, ఎంపిడిఒ సంపతి దివిజా మాట్లాడుతూ 4వ విడత ఆసరా సంబరాలు కింద రాష్ట్ర ప్రభుత్వం 967 స్వయం సహాయక సంఘాలకు రూ.10 కోట్ల 6 లక్షల 23వేల 394 బ్యాంకు ఖాతాల్లో వేసినట్లు చెప్పారు. ముందుగా మహిళలు సిఎం జగన్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఏరియా కో-ఆర్డినేటర్ నీలకంఠారెడ్డి మాట్లాడుతూ బిర్లా ఆదిత్యా కంపెనీలో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి, ఎపిఎం బాలస్వామి, ఎంపిటిసిలు భారతి, కటిక చంద్రశేఖర్, పద్మా జయలక్ష్మిదేవి, రహంతుల్లాఖాన్ బక్కన్నగారిపల్లె, అయ్యవారిపల్లె సర్పంచులు మల్లయ్య, రామగంగిరెడ్డి, మండల సమాఖ్య ఇసిలు, సిసిలు, డ్వాక్రా సంఘాల మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : అక్క చెల్లెమ్మల ఆనందమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ అన్నారు. ఆ మేరకు చెక్కులను బుధవారం పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డులో ఉన్న శ్రీకర్ కళ్యాణ మండపంలో పొదుపు సంఘాల మహిళలకు మెప్మా ఆధ్వర్యంలో అందజేశారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పులివెందుల మున్సిపాలిటీలోని 968 సంఘాల 9642 మంది సభ్యులకు రూ.38 కోట్లు మంజూరు చేశారన్నారు. 2024 ఎన్నికల్లో కూడా మహిళలు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అండగా ఉండి లక్ష మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కడప ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని ఐదు లక్షల మెజార్టీ వచ్చేలా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. పులివెందుల రోటరీపురం గ్రామంలో కౌన్సిలర్ సలీమా, ఆర్‌పి రమణమ్మ, పొదుపు సంఘాల మహిళలు జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, వైస్ చైర్మన్ ఆఫీస్, జేఏసీ కన్వీనర్లు కిషోర్, చంద్రమౌళి. మెప్మా పీడీ సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళలకు చెక్కు అందిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, వరప్రసాద్

అభివృద్ధికి నోచని ప్రభుత్వ ఆస్పత్రి

- సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు ప్రభుత్వ హాస్పిటల్ ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని సిపిఎం పట్టణ కార్యదర్శి గోపాల దాస్ ఏసుదాసు అన్నారు. బుధవారం స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్‌లో నిత్యం ప్రజలు అనారోగ్యాల కారణంచేత వైద్యం చేయించుకోవడానికి ఎంతో మంది ప్రజలు వస్తుంటారన్నారు. ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల రోజు రోజుకూ కొన్ని అనివార్య సంఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు. అనారోగ్య కారణాలతో గుర్తు తెలియని మృతదేహాలు, కొంతమంది ఆత్మహత్య చేసుకున్నవారు, ప్రమాదాలకు గురైన మృతదేహాలు ప్రభుత్వ హాస్పిటల్‌కు వస్తుంటాయన్నారు. వీటిని భద్రపరిచిన గదిని కనీస సౌకర్యాలు కల్పించకుండా ఉన్నారన్నారు. కనీసం నూతన రిఫ్రిజిరేటర్ లేకపోవడం చాలా దారుణమన్నారు. వీటన్నిటిని చూస్తే హాస్పిటల్ సిబ్బంది చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలిపారు. వెంటనే 100 పడకలకు సంబంధించి ప్రత్యేక అవసరాలు, శానిటేషన్ వర్కర్స్‌ను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ సహాయ కార్యదర్శులు దాసరి విజయ్, వినయ్‌కుమార్, రాజు పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే ఫీజులు ఉండేలా చూడాలి

- ట్రిపుల్‌ఐటిలో విద్యార్థుల ఆందోళన

ప్రజాశక్తి - వేంపల్లె

పాత పద్ధతిలోనే ట్రిపుల్‌ఐటిల్లో ఫీజులు అమలు చేయాలంటూ బుధవారం విద్యార్థులు ఆందోళన చేశారు. ట్రిపుల్‌ఐటిలోని అకాడమిక్ బ్లాక్ వద్ద పాత పద్ధతిలోనే ఫీజులు ఉండేలా చూడాలంటూ ఇ-3, ఇ-4కు చెందిన విద్యార్థులు ధర్నా చేపట్టారు. అధికంగా పెంచిన ఫీజులను చెల్లించబోమని రోడ్డుపైనే కూర్చున్ని నిరసన చేశారు. ట్రిపుల్ ఐటీ అధికారులు విద్యార్థులను నచ్చ జెప్పినప్పటికీ వినకుండా రోడ్డుపైనే కూర్చున్నారు. స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినంత వరకు ధర్నాను విరమించబోమని విద్యార్థులు చెప్పారు. ఈ విషయమై ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ 2020 కన్నా ముందుఉన్న విద్యార్థులకు ప్రభుత్వం స్కాలర్‌షిప్ ఎక్కువ ఇస్తున్నట్లు చెప్పారు. దీంతో స్కాలర్‌షిప్ విద్యార్థులకు నాన్ స్కాలర్ షిప్ విద్యార్థుల మధ్య తేడా కనిపిస్తున్నట్లు చెప్పారు. ఈ సమస్యను వారం రోజుల్లో తీరుస్తామని ఆయన తెలిపారు.

సమావేశానికి అనుమతించలేదని పాత్రికేయుల ధర్నా

- సమావేశాన్ని బహిష్కరించిన నలుగురు కౌన్సిలర్లు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జరిగిన కౌన్సిల్ సమావేశానికి మీడియా ప్రతినిధులను అనుమతించలేదని వారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మున్సిపాల్టీలోని టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో అవినీతి ఆరోపణలున్నాయి. మున్సిపల్ స్థలాలను సైతం కబ్జా నిర్మాణాలు చేపట్టిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇలాంటి అంశాలపై అసమ్మతి కౌన్సిలర్లు సభాముఖంగా ప్రశ్నించాలని అనుకున్నట్లు తెలిసింది. 5వ వార్డు కౌన్సిలర్ మురళీధర్‌రెడ్డి, 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్‌బాషా, 19వ వార్డు కౌన్సిలర్ మునీర్, 22వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్‌గౌస్ చట్టవ్యతిరేక కార్యక్రమాలపై అసమ్మతి వ్యక్తం చేశారు. ధర్నా చేస్తున్న సమయంలో మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి మీడియా వారితో మాట్లాడుతూ మీడియా అంటే తనకు గౌరవం ఉందన్నారు. కొంత మంది అసమ్మతి కౌన్సిలర్లు కౌన్సిల్ హాల్లో గొడవలు సృష్టించాలని వచ్చినట్లు తనకు సమాచారం ఉందన్నారు. మీడియా ముందు వారింకా రెచ్చిపోయే ప్రమాదం ఉందని, అలాంటి వారిని కట్టడి చేయడం కోసం మీడియాను అనుమతించలేదన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న మీడియాను అనుమతించకపోవడం అన్యాయం అని, ఇందుకు నిరసనగా తాము కూడా కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నామని అసమ్మతి కౌన్సిలర్లు తెలిపారు.

వ్యవసాయంలో రాణించేలా కృషి చేయాలి

మాట్లాడుతున్న జిల్లా రైతు ఉత్పత్తిదారుల సంఘం ఎపిఎం రెడ్డెయ్య

ప్రజాశక్తి - చాపాడు

మహిళా సంఘాల సభ్యులు వ్యవసాయంలో రాణించేలా కృషి చేయాలని జిల్లా రైతు ఉత్పత్తిదారుల సంఘం ఎపిఎం రెడ్డయ్య సూచించారు. బుధవారం స్థానిక శ్రీ శక్తి భవన్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థ మండల కమిటీలను ఏన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వ్యక్తిగత రుణాలు, పశుపోషణ, చిరు వ్యాపారాలకే పరిమితమైన మహిళా సంఘాలను ప్రస్తుతం వ్యవసాయ అభివృద్ధికి కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా రైతు సంఘాలను ఏర్పాటు చేసి, తద్వారా వ్యవసాయం, పశుపోషణ, మార్కెటింగ్ వంటి రంగాల్లో అధికారులతో చర్చించడం, వ్యవసాయానికి అవసరమైన మెలకువలు పాటించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. అనంతరం మండల రైతు మహిళా సంఘం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా మడూరుకు చెందిన ఎస్.వరలక్ష్మి, ఉపాధ్యక్షులుగా వెదురూరుకు చెందిన లక్ష్మీజ్యోతి, ఉప కార్యదర్శిగా బద్రిపల్లెకు చెందిన జి.నాగేశ్వరమ్మ, కార్యదర్శిగా చిన్న గురువలూరుకు చెందిన సుశీలమ్మ, కోశాధికారిగా పెద్ద గురువలూరుకు చెందిన నాగరాజేశ్వరిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డిపిఎం ఎల్‌హెచ్ వెంకటస్వామి, శ్రీనిధి ఎపిఎం నాగేంద్రబాబు, వ్యవసాయ అధికారి మ్యాగీ, ఎపిఎం వెంకటరమణ, సిసిలు, యానిమేటర్లు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

స్పెషల్ క్యాంపు సర్టిఫికెట్లతో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బొజ్జవారిపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేకశిబిరం బుధవారం ఏడవ రోజుతో ముగిసింది. ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌చే స్పెషల్ సర్వే ఆఫ్ యూత్ కార్యక్రమం నిర్వహించారు. ముగింపు సందర్భంగా ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంపులో భాగంగా ఏడు రోజులు జరిగిన వివిధ సేవా కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ చాలా చక్కగా తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వహించారని ప్రశంసిస్తూ.. వైవీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ వారిచ్చిన సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటరమణారెడ్డి, సచివాలయ సెక్రెటరీ రామాంజనమ్మ, డిజిటల్ అసిస్టెంట్, స్థానిక పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు భద్రయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

శుద్ధినీటి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రామసుధాకర్‌రెడ్డి

యువత బ్యాంక్ రుణాలను సద్విని యోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు పొందాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ పి.రాజశేఖర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రమైన చాపాడులో బుధవారం ఇండి యన్ గ్యాస్ ఏజెన్సీ సమీపంలో కీర్తన్ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను ప్రొ గ్రెసివ్ ఫౌండేషన్ అధ్య క్షులు చాపాటి రామ సుధాకర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. యూని యన్ బ్యాంక్ ఆర్థిక సహకారంతో రూ.10 లక్షలతో అధునాతన వాటర్ ప్యూరిఫైడ్ ప్లాంటును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ మహిళలు ముందుకు వచ్చి ఇలాంటి ప్లాంట్లు ఏర్పాటు చేయడం వల్ల స్వయం ఉపాధితోపాటు మహిళా అభ్యున్నతికి, ఆత్మస్థైర్యానికి దోహదపడతారన్నారు. స్వయం ఉపాధి పథకాల ఏర్పాటుకు యువత ముందుకు రావాలని, అందుకు తమ బ్యాంకు ఆర్థిక సహకారాలు అంది స్తుందన్నారు. చాపాటి రామ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ ప్రజలకు చాలా ఉపయో గపడుతుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ సిబ్బంది, నిర్వాహకులు ప్రమోద్, ఉప సర్పంచ్ విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సహజం

ప్రజాశక్తి - వేంపల్లె

ఉద్యోగ విరమణ అనేది ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి సహజమని ఎంఇఒ జాఫర్ సాదిక్, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివమునెమ్మ పేర్కొన్నారు. స్థానిక బాలుర పాఠశాలలో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ సి.ఓబులేసు, ఎంఇఒ బండి వీరారెడ్డి బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా వేర్వేరుగా వారికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బండి వీరారెడ్డి, ఓబులేసు విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ప్రశంసించారు. కార్యక్రమంలో ఎస్టీయు నాయకుడు నరసింహరెడ్డి మాట్లాడారు. చింతలమడుగుపల్లె ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న సావిత్రమ్మ ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 స్టాలిన్ ఐజాక్, భారతి పాఠశాల హెచ్‌ఎం ఆంజనేయులు, రామిరెడ్డిపల్లి జడ్పీ పాఠశాల హెచ్‌ఎం నాగాంజనేయులు, వైఎస్ఆర్ టిఎఫ్ నాయకుడు అమర్నాథ్‌రెడ్డి, శ్రీచైతన్య పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి, నాగులగుట్టపల్లె హెచ్‌ఎం రవికుమార్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరి శ్రీనువాసులు, పలువురు ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

నూతన కమిషనర్‌గా రామకృష్ణయ్య బాధ్యతలు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

బాధ్యతలు చేపడుతున్న రామకృష్ణయ్య

ఎర్రగుంట్ల నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా రామకృష్ణయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఎర్రగుంట్లకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న పగడాల జగన్నాథ్ పుట్టపర్తి మున్సిపల్ కార్పొరేషన్‌కు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా జగన్నాథ్‌ను మున్సిపల్, సచివాలయ సిబ్బంది సభ ఏర్పాటు చేసి ఘనంగా వీడ్కోలు పలికారు. కౌన్సిలర్లు తుంగా వెంకటరామిరెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎంపిడిఒ భాగ్యలక్ష్మిని సన్మానిస్తున్న సిబ్బంది

ఎర్రగుంట్ల మండల సర్వసభ్య సమావేశం బుధవారం సాదాసీదాగా ముగిసింది. సమా వేశాన్ని ఎంపిడిఒ భాగ్యలక్ష్మి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా అన్ని శాఖల అధికారులు పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ఎంపిడిఒ భాగ్యలక్ష్మి బదిలీపై కర్నూలు జిల్లాకు వెళుతున్నందున ఆమెను ఘనంగా సన్మానించారు. తహశీల్దార్ నాగేశ్వరరావు, జడ్పిటిసి బాలయ్య, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఎం ఇఒలు శివప్రసాద్, వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఎఇ రామకీష్ణ, ఇఒపిఆర్‌డి రం తుల్లయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యాలయ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ



జగనన్న ఇళ్ల పట్టాను అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్ : జగనన్న గృహ నిర్మాణ లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పి.బొమ్మేపల్లి గ్రామంలో సర్పంచ్ రామనాథరెడ్డి అధ్యక్షతన బుధవారం ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమంతోపాటు వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారన్నారు. ఇందులో భాగంగానే ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేర్చడానికి, ఇల్లు లేని లబ్ధిదారులను గుర్తించి వారికి పంపిణీ చేస్తున్నారని తెలిపారు. సర్పంచ్ రామ్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ 38 మందికి ఇంటి పట్టాలను ఇచ్చామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రతాప్‌రెడ్డి, అమర్‌నాథ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి పంచాయతీ కార్యదర్శి శివమహేంద్రారెడ్డి, ఆర్ఐ రోహిత్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

శ్రీ గంగమ్మ దేవాలయం
అయ్యవారిపల్లె (గ్రా), వేంపల్లె (మం), కడప జిల్లా.
e-Procurement Tender
NIT NO. P1/COE/1615/223 Dt: 25.12.2023
దేవాలయ పున: నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : ధర్మకర్త